


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 253, పేజీలు - 08

శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## ఖమ్మంలో ఇళ్ల కూల్చివేత వివాదం ఏమిటి.?

### - బాధితుల్ని ప్రభుత్వం రోడ్డున పడేసిందా?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మం నగరాన్ని ఆనుకుని ఉన్నవెలుగుమట్ల భూదాన్ భూముల్లో నిర్మించుకున్న సుమారు 650 ఇళ్లను రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు. ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం ఇంట్లోని సామాన్లు సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా జేసీబీలతో గూడును నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనులు చేసుకుంటూ, అప్పులు చేసి కష్టపడి సంపాదించిన సొమ్ముతో

2లో..



## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే

## ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం

### - వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్

ఖమ్మం (ప్రశ్న న్యూస్) ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం

2లో..






## బల్దియా ఎన్నికలపై

# బీఆర్ఎస్ ఫోకస్

### - కంచుకోటపై గ్రౌండ్ వర్క్ స్టార్ట్
### - మళ్లీ జెండా పాతేందుకు రూట్‌మ్యాప్ రెడీనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలపై ఫోకస్ పెట్టిందా? బల్దియా ఎన్నికల్లో తమసత్తా చాటాలని ప్రభుత్వం భావిస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీవేవ్‌లోనూ జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. గత ఎన్నికల్లో గెలుపొందిన రెండు అసెంబ్లీ స్థానాలను సైతం బీఆర్ఎస్ కోల్పోయింది. అయితే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మాత్రం గెలుపొందాలని గట్టిగా భావిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తాచాటాలని భావిస్తోంది గులాబీదళం. ఈ మేరకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేస్తోంది అని తెలుస్తోంది.

#### జీహెచ్ఎంసీ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ అనంతరం జరిగిన ఎన్నికల్లో ఉనికిని కాపాడుకుంది. పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో ఢీ అంటే ఢీ అంది. అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందినప్పటికీ బీఆర్ఎస్ సైతం తమ ఉనికిని కాపాడుకుంది. ఆ పార్టీ ఊహించిన స్థానాలను అయితే దక్కించుకుంది అని పార్టీ నేతలు చెప్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు పురపోరులో కూడా తమ సత్తాచాటింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తమ సత్తా చాటింది. అంటే పల్లెపోరులో ఇటు పురపోరులోనూ బీఆర్ఎస్ పరువుకాపాడుకుంది. తాజాగా త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫుల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

#### మూడు కార్పొరేషన్లలో దూసుకెళ్లేలా గూలాబీ పార్టీ ప్లాన్

బీఆర్ఎస్ పార్టీకి జీహెచ్ఎంసీ కంచుకోట అని చెప్పాలి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం కారు దూకుడు ముందు నిలబడ లేకపోయింది. కాంగ్రెస్ వేవ్‌లో కూడా అత్యధిక సీట్లు గెలుచుకుంది బీఆర్ఎస్. జీహెచ్ఎంసీ పరిధిలో 24 అసెంబ్లీ స్థానాలు ఉంటే ఏకంగా 15 స్థానాల్లో

2లో..

## భారత్-ఇజ్రాయెల్ మధ్య

# కీలక ఒప్పందాలు

### - మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని 'శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం'స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు 'క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్' ఏర్పాటు

2లో..

## నల్లమల సాగర్ వల్ల

## రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు

### - సముద్రంలోకి పోయే నీటినే వాడుకుంటామన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర భవిష్యత్తు నీటి లభ్యతపైనే ఆధారపడి ఉందని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను జల సమృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గోదావరి నుంచి ఏటా 3 వేల టీఎంసీల వరద జలాలు సముద్రం పాలవుతున్నాయని, ఈ వృధాను అరికట్టి రాష్ట్రవ్యాప్తంగా సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించేలా భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

#### నదుల అనుసంధానం - ప్రాజెక్టుల పునరుద్ధరణ

వంశధార నుండి పెన్నా వరకు రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడం ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా వివాదాస్పదం అవుతున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై ఆయన కీలక వివరణ ఇచ్చారు. వృధాగా పోయే

2లో..

## అధిక ఫీజులు వసూలు చేస్తే

# ప్రైవేటు స్కూల్స్ అనుమతి రద్దు

### - సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



- విద్యా శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- పైలెట్ ప్రాజెక్టు తరహాలో నియోజకవర్గంలో ఒకటి
- ఏఐ సాంకేతికపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల వసూళ్లు జరుగుతున్నాయి. దీనికి వ్యతిరేకంగా తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వాలకు మొకరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. రకరకాల ఖర్చుల పేరుతో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలు పీల్చుతున్నాయి. ఎల్‌కేజీ నుంచి మొదలుపెడితే ఉన్నత స్థాయి విద్య వరకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆగడాలు అన్నీ ఇన్నీ కాదు. ఈ క్రమంలోనే తెలంగాణ విద్యా శాఖ

2లో..

## రఘురామ కేసులో ట్విస్టులు

### - సునీల్ నాయక్ పై వారెంట్
### - సీబీఐ జోక్యం కోరిన సునీల్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు పై గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన కస్టడీ దాడి వ్యవహారంలో మరిన్ని ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ కేసుపై దర్యాప్తు జరుపుతున్న గుంటూరు పోలీసులు నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి, ప్రస్తుత బీహార్ అగ్నిమాపక శాఖ ఐజీ సునీల్ నాయక్ ను అక్కడికి వెళ్లి అరెస్టు చేసినా స్థానిక కోర్టు పీటీ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఏపీ పోలీసులకు షాక్ తప్పలేదు.

2లో..

## తెలంగాణ కాంగ్రెస్ 99 రోజుల

# యాక్షన్ ప్లాన్

### - ఇక నెక్స్ట్ లెవల్ రాజకీయమే!



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాలనలో వేగం పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ నలుగురు కీలక మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు.

2లో..

## తెలంగాణలో భారీగా

# ఐఏఎస్‌ల బదిలీలు

### - 45 మంది ట్రాన్స్‌ఫర్స్





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 45 మంది అధికారులకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ రాత్రి ఆదేశాలు జారీ చేసింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బదిలీ ఉత్తర్వులు జారీ

2లో..

## జూబ్లీహిల్స్ మంగళగౌరిలో

# ఘోర అగ్నిప్రమాదం

### - కాలి బూడిదైన బట్టల షోరూం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్‌లో రోడ్ నంబర్ 36లో మంగళగౌరి బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వేగంగా షోరూం మట్నొత్తం మంటలు వ్యాపించి భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా పొగలు వ్యాపించాయి. పక్కనే ఉన్న బిల్డింగ్‌లకు కూడా మంటలు వ్యాపిస్తున్నాయి. స్థానికుల సమాచారం మేరకు వెంటనే ఫైర్ సిబ్బందికి అక్కడకు చేరుకున్నారు. ప్రస్తుతం మంటల్ని అదుపులోకి తీసుకొచ్చేందుకు

2లో..

## ముఖ్యమంత్రిగా కాకుండా పెద్దన్నలా కలిశాను

### - శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అధికారులతో సీఎం రేవంత్ భేటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్-1, గ్రూప్-2 అధికారులుగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న యువ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని

2లో..



## కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

### - కాళేశ్వరం వైఫల్యాలపై మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని ఆయన ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.08 లక్షల కోట్ల అంచనాతో నిర్మించి, కేవలం

2లో..

ప్రజాప్రశ్న



# ఖమ్మంలో ఇళ్ల కూల్చివేత వివాదం ఏమిటి.?

ఒక్కో ఇటుక పేర్చుకుని నిర్మించుకున్న ఇళ్లు కళ్లముందే ధ్వంసమవుతుంటే మహిళలు, వృద్ధులు అడ్డంగా పడుతూ రోదించిన తీరు అక్కడి వారిని కలిచివేసింది.

### భూదాన్ బోర్డుకు చెందిన భూములు

ఈ భూములు భూదాన్ బోర్డుకు చెందినవని, ఇవి ప్రభుత్వ పరిధిలోకి వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. గత ఎనిమిది నెలలుగా పేదలు ఈ భూమిలో గుడిసెలు వేసుకుని, క్రమంగా రేకుల ఇళ్లు, పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. సుమారు 17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ కొన్ని కోట్ల రూపాయలు ఉంటుందని సమాచారం. గతంలోనే అధికారులు ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, ఇళ్ల నిర్మాణాలు ఆగకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఈ తొలగింపు చర్యలు చేపట్టినట్లు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

### కోర్టు ఆదేశాలు అంటున్న అధికారులు - విపక్షాల ఆగ్రహం

ఈ ఘటనపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వంటి పార్టీల నేతలు బాధితులకు మద్దతుగా నిలుస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పేదల ఇళ్లను కూల్చడం అమానుషమని, వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో తాము పేదలకు అండగా ఉన్నామని, ఇప్పుడు అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టారు.

### కోర్టు ఆదేశాల వల్లేనంటున్న కాంగ్రెస్ నేతలు

అధికార కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. ఇవి భూదాన్ భూములు కావడం వల్ల చట్టపరమైన చిక్కులు ఉన్నాయని, ప్రభుత్వ భూములను ఆక్రమించడం సరైనది కాదని కొందరు నేతలు వివరిస్తున్నారు. అయితే, నిజమైన పేదలకు అన్యాయం జరగకుండా చూస్తామని, అర్హులైన వారికి ప్రభుత్వం తరపున ఇళ్ల పట్టాలు లేదా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని స్థానిక కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఆక్రమణలు మొదలయ్యాయని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొంటున్నారు.

### ఖమ్మంలో ఉద్రిక్త పరిస్థితులు

ఖమ్మంలో ఇళ్ల కూల్చివేత వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధితులు తమ సామాన్లతో శిథిలాల మధ్యే వర్షంలో కాలం గడుపుతున్నారు. పిల్లల చదువుల కారణంగా తమను కరుణించాలని, తమకు గూడు కల్పించాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని, రాజకీయాల కంటే పేదల బతుకులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తులు వ్యక్తమవుతున్నాయి.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే
# ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం

ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. "ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు" అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే
# ప్రైవేటు స్కూల్స్ అనుమతి రద్దు

మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ రూపొందించేందుకు ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ అందించిన సమగ్ర నివేదిక తర్వాత సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖపై కీలక సమీక్ష నిర్వహించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేటు పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తే వాటి అనుమతి రద్దుతో పాటు అధికంగా వసూలు చేసిన ఫీజును రికవరీ చేసేలా నిబంధనలు విధించాలని సీఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి సలహాలను ప్రజాభిప్రాయం కోసం వెబ్?సైట్?లో ఉంచాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖపై సంబంధిత ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్?లోని ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో ఎలాంటి రాజీ పడొద్దని పేర్కొన్నారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్స్ వంటి పెద్ద పెద్ద విద్యాలయాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు కచ్చితంగా పాలు అందించాలని ఆదేశించారు. వాటిని విజయ డైరీ నుంచి సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఆర్టిఫిషియల్ టెక్నాలజీ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించాలని పేర్కొన్నారు.కోర్ అర్బన్ రీజియన్ కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా తయారవుతున్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల లాగే విద్యార్థులకు ట్రాన్స్‌పోర్టు సహా అన్ని సౌకర్యాలను కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో?ి విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సులను ఏర్పాటు చేయడం పైనా అధ్యయనం చేయాలని అధికారులకు హితవు పలికారు. ఇక విద్యా శాఖపై సీఎం నిర్వహించిన ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఏయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్రంలో సమగ్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ సీఎం రేవంత్ రెడ్డికి సమగ్ర రిపోర్ట్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 305 స్కూళ్లను సందర్శించి ఈ రిపోర్ట్‌ను తయారు చేసినట్లు కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో ఏకంగా 46 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసినట్లు వివరించారు.

# రఘురామ కేసులో ట్విస్టులు

ఈ నేపథ్యంలో ఏపీ పోలీసుల దూకుడు చర్యల్ని తప్పు పట్టిన బీహార్ కోర్టు రాబోయే 30 రోజుల పాటు సునీల్ నాయక్ ను అరెస్టు చేయకుండా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రూటుమార్చిన ఏపీ పోలీసులు.. ఇప్పుడు ఆయనపై ఇక్కడి కోర్టును ఆశ్రయించి నాన్ బెయిలబుల్ వారెంట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తద్వారా ఆయన్ను మరోసారి బీహార్ వెళ్లి అరెస్టు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. సునీల్ నాయక్ పరారీలో ఉన్నట్లు ఏపీ పోలీసులు చెప్తున్నారు.మరోవైపు రఘురామ కేసులో తనను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు చేస్తున్న ప్రయత్నాలపై స్పందించిన సునీల్ నాయక్ తాజాగా ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న రఘురామ తనకు ఫోన్ చేసి బెదిరించే ప్రయత్నం చేశారని, తాను కాల్ లిఫ్ట్ చేయకపోవడంతో తన మిత్రుడి ద్వారా మాజీ సీఎం జగన్ తో పాటు ఐపీఎస్ పీవీ సునీల్ కు వ్యతిరేకంగా మాట్లాడాలని, లేకపోతే ఈ కేసులో తనను నిందితుడిగా చేరుస్తామంటూ గతంలో హెచ్చరించారని ఇందులో తెలిపారు. రఘురామ కాల్ రికార్డుల్ని పరిశీలిస్తే ఈ కేసులో ఎంత మందిని ఒత్తిడి చేశారో, ఎంతమందిని ఇరికించాలని చూస్తున్నారో తెలుస్తుందన్నారు. ఈ ట్వీట్ పై స్పందించిన ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్.. తప్పుడు సాక్ష్యాలను సమర్పించమని రఘురామ తనను బెదిరించారని సునీల్ నాయక్ ఆరోపించారని, సీడీఆర్, ఐపీడీఆర్ ద్వారా దీనిని ధృవీకరించాలని కోరారు. కారణం రఘురామ సీబీఐ కేసులను ఎదుర్కొంటుండటమే అన్నారు. ఆర్సీబీడీ1/2019/ఈ/0003 (?947 కోట్ల మోసం), ఆర్సీబీడీ1/2021/ఈ/0002 (?238 కోట్ల మోసం) ఇతర బ్యాంకు మోసం కేసులు ఆయనపై ఉన్నాయన్నారు. నాయక్ వాదనలు నిజమైతే, సీబీఐ దర్యాప్తులో ఉన్న ఆ కేసుల్లో సాక్షులను రఘురామ బెదిరించి ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు.

# బల్దియా ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసింది.అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో సత్తా చాటిన బీఆర్ఎస్ అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో రెండు సిట్టింగ్ స్థానాలను కోల్పోయింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయకేతనం ఎగురవేసింది.మరోవైపు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో గ్రేటర్ పరిధిలో ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 12కి పడిపోయింది. అయినప్పటికీ జీహెచ్ఎంసీ పరిధిలో కారు జోరు బాగానే ఉంటుంది అని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. తెలంగాణకు గుండె లాంటి గ్రేటర్ హైదరాబాద్‌లో తమ సత్తా చాటాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా ఏర్పడిన సైబరాబాద్, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ తమ సత్తా చాటాలని బీఆర్ఎస్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది.

### హ్యాట్రిక్ విజయంపై బీఆర్ఎస్ ఫోకస్

ఇక 2016లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శించింది. ఆ ఎన్నికల్లో 150 డివిజన్లకు గాను బీఆర్ఎస్ 99 డివిజన్లలో గెలుపొంది రికార్డు నెలకొల్పింది. అదే 2020 వచ్చేసరికి 56 కార్పొరేట్ సీట్లను సొంతం చేసుకుని ఎంఐఎంతో కలిసి మేయర్ సీటును కైవసం చేసుకుంది. అయితే త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ విజయం తమనే వరిస్తుంది అని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ మూడు కార్పొరేషన్లకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బీఆర్ఎస్ దే అన్నట్లుగా ప్రతీ ఒక్కరిని సిద్ధం చేయాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### గ్రేటర్‌లో పట్టుకోల్పోతే కష్టమే?

గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు కోల్పోతే మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని బీఆర్ఎస్ భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలలో 15 మంది ఎమ్మెల్యేలు జీహెచ్ఎంసీ పరిధిలో గెలుపొందిన ఎమ్మెల్యేలే కావడం విశేషం.అందుకే ఈ ఉమ్మడి జీహెచ్ఎంసీలో పట్టుకోల్పోకూడదనే లక్ష్యంతో బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే గులాబీ బాస్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందుకు సిద్ధంగా ఉండాలని నేతలకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎక్కడిక్కడ లీడర్లను అలర్ట్ చేసి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలను అప్రమత్తం చేసి రెగ్యులర్‌గా ఫీల్డ్‌లోనే ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది.అంతేకాదు మరో వారం, పది రోజుల్లో ఇన్‌చార్జిలను సైతం ప్రకటించే ఛాన్స్ ఉందని బీఆర్ఎస్ వర్గాల నుంచి సమాచార అందుతోంది.

# భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు.వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ 'క్నెస్సెట్'లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

### మోదీ పర్యటన చిన్నదే అయినా అద్భుతం: నెతన్యాహు ప్రశంసలు

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇది ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్'లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది" అని నెతన్యాహు ప్రశంసించారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. "ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం" అని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీకి నెతన్యాహు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

## నల్లమల సాగర్ వల్ల
# రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు

**- సముద్రంలోకి పోయే నీటినే వాడుకుంటామన్న చంద్రబాబు**

నీటినే తాము వాడుకుంటున్నామని, దీనివల్ల పొరుగు రాష్ట్రాలకు ఎటువంటి నష్టం లేదని, పైగా రెండు తెలుగు రాష్ట్రాలకు లాభమే కలుగుతుందని ఉద్ఘాటించారు. గంగా-కావేరీ అనుసంధానం తన చిరకాల స్వప్నమని, ఆ దిశగా అడుగులు పడాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.

### గత ప్రభుత్వ వైఫల్యాలు - భవిష్యత్తు కార్యాచరణ

గత ఐదేళ్లలో సాగునీటి రంగం తీవ్ర విధ్వంసానికి గురైందని ముఖ్యమంత్రి మండిపడ్డారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినడం మానవ తప్పిదమేనని, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలు చేశారని విమర్శించారు. అయితే, ఆ వైఫల్యాలను సరిదిద్ది, వచ్చే ఏడాది జూలై నాటికి వెలిగొండ మొదటి దశను పూర్తి చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల కోసం రూ. 2 వేల కోట్లు కేటాయించి, దశలవారీగా పనులు పూర్తి చేస్తామని, చింతలపూడి ఎత్తిపోతల ద్వారా ఉమ్మడి ఏలూరు, కృష్ణా జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు.

### భూగర్భ జలాలే నిధులు - ప్రజా భాగస్వామ్యం

సాంకేతికతను జోడించి భూగర్భ జలాలను పెంపొందించడంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులోనే నీరు లభ్యమవుతోందని, దీనివల్ల విద్యుత్ వినియోగం తగ్గి రూ. 91 కోట్లు ఆదా అయ్యాయని వెల్లడించారు. నీటి నిర్వహణ బాధ్యతలను మళ్ళీ నీటి వినియోగదారుల సంఘాలకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ఒక పక్కా బ్లూ ప్రింట్‌తో ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ మంగళగౌరిలో
# ఘోర అగ్ని ప్రమాదం

ప్రయత్నిస్తున్నారు. షోరూం ముందు ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్‌లో ముందుగా మంటలు వచ్చినట్లు తెలిసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గురువారం ఉదయం షోరూం తెరుస్తున్న సమయంలో అకస్మాత్తుగా నిప్పురవ్వలు చెలరేగి టెంపుల్ సెట్‌కు అంటుకున్నట్లు షోరూం సిబ్బంది తెలిపారు. టెంపుల్ సెట్ కొబ్బరి పీచు, ఫ్లాస్టిక్‌తో చేసింది కావటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అనంతరం షోరూం లోపలికి కూడా మంటలు వ్యాపించి ఖరైదన బట్టలు కాలిబూడిదయ్యాయి. భవనం మొత్తం మంటలు, దట్టమైన పొగతో నిండిపోగా.. పక్క బిల్డింగ్‌లోని వాళ్లు భయాందోళనకు గురవుతున్నారు. మంటలు భారీగా ఎగిసి పడుతుండటంతో రోడ్డుపై నుండి వెళ్లే వాహనాలను ఎక్కడికక్కడ ఆగిపోవటంతో కాస్త ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో షోరూంలో ఎవరూ లేరు. మంటలు వ్యాపించగానే సిబ్బంది అంతా బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా ఆస్తి నష్టం మాత్రం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. కాగా, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నీచర్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మట్నత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత నాంపల్లిలోని ఎఫ్ఎస్ఎల్ కార్యాలయంలోనూ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనలో పోలీస్ శాఖకు చెందిన కీలక ఫైల్స్, డేటా అగ్నికి ఆహుతైంది. ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తుండటంతో అగ్ని ప్రమాదాలు జరిగి అవకాశం ఎక్కువగా ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ సెఫ్టీ అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ 99 రోజుల యాక్షన్ ప్లాన్

### ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు కార్యాచరణ

రాబోయే ఎన్నికల నాటికి ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ఈ సబ్ కమిటీ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయనుంది. గ్రామీణ మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ ప్లాన్ ప్రధానంగా దృష్టి సారించనుంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా ప్రభుత్వం యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది.

### వచ్చే మూడు నెలలు యంత్రాంగం అంతా ప్రజల్లోనే

ప్రభుత్వ వ్యూహం ప్రకారం రాబోయే మూడు నెలల పాటు మంత్రులు, ఉన్నతాధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలోనే పర్యటించనున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు, కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరువ చేయడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని కాంగ్రెస్ భావిస్తోంది.

### గ్రామ స్థాయిలో పెండింగ్ పనులు పూర్తి చేసేలా సన్నాహాలు

ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి నియోజకవర్గంలోనూ అభివృద్ధి పనుల సందడి నెలకొనేలా చూడాలని సబ్ కమిటీ నిర్ణయించింది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వంద రోజుల లోపు స్పష్టమైన మార్పు చూపడం ద్వారా ఎన్నికల బరిలోకి దిగాలని ప్రభుత్వం యోచిస్తోంది. అధికారులకు సైతం స్పష్టమైన గడువులను నిర్దేశించి, పనుల్లో జాప్యం లేకుండా పర్యవేక్షించే బాధ్యతను ఈ నలుగురు మంత్రుల కమిటీకి అప్పగించారు.

## తెలంగాణలో భారీగా
# ఐఏఎస్‌ల బదిలీలు

చేశారు.

### కీలక శాఖల్లో మార్పులు

ప్రభుత్వం జిల్లా యంత్రాంగంలో మార్పులతోపాటు కీలక శాఖల్లో ఉన్న అధికారులను కూడా ట్రాన్స్‌ఫర్ చేసింది ప్రభుత్వం. ఇప్పటి వరకు పరిశ్రమల, ఐటీ శాఖ స్పెషల్ సెక్రటరీగా ఉన్న సంజయ్‌కుమార్‌ను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు మార్చారు. పంచాయతీ రాజ్ శాఖలో ఉన్న శ్రీధర్‌ను ఐటీ, పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీగా తీసుకొచ్చారు. దీంతోపాటు మైనింగ్, జియాలజీ శాఖ బాధ్యతలను ఆయనకు అదనంగా కేటాయించారు. రాహుల్‌బొజ్జాను సాగునీటి శాఖనుంచి సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆయనకు బీసీ సంక్షేమ శాక అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆ శాఖ బాధ్యతలు చూస్తున్న ఈ శ్రీధర్‌ను సాగునీటి పారుదల శాఖకు మార్చారు.

### ఆర్థిక, విద్యుత్ శాఖల్లో మార్పులు

ప్రభుత్వానికి అత్యంత కీలకమైన ఆర్థిక శాఖలో కూడా మార్పులు చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ సెక్రటరీగా ఉన్న గౌరవ్ ఉప్పల్‌ను ఆర్థిక, ప్రణాళిక శాఖ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆయనకు తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ రంగంలో సంస్కరణల్లో భాగంగా ముషార్ అలీ ఫరూఖీని కొత్తగా ఏర్పాటు చేయనున్న మూడో డిస్కమ్‌కు సీఎండీగా నియమించారు. జితేష్ వి. పాటిల్‌ను టీజీఎస్పీడీసీఎల్ సీఎండీగా నియమించారు.

### జిల్లా కలెక్టర్లకు స్థాన చలనం

ప్రభుత్వంలోని కీలక శాఖల్లోనే కాకుండా జిల్లా కలెక్టర్లను కూడా ప్రభుత్వం మార్చింది. పది జిల్లాలకుపైగా కలెక్టర్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. జిల్లా యంత్రాంగంలో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా విజియేంద్ర స్థానంలో కుష్బూ గుప్తాను నియమించింది. కరీంనగర్‌కు పమేలా సత్పతి స్థానంలో కొత్త కలెక్టర్‌గా చిత్రా మిశ్రాకు బాధ్యతలు అప్పగించారు. యాదాద్రి భువనగిరికి హనుమంతురావు స్థానంలో అనురాగ్ జయంతిని తీసుకొచ్చారు. మెదక్ జిల్లాకు రాహుల్ రాజ్ స్థానంలో ప్రతిమ సింగ్‌ను తెచ్చారు. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్‌ను బదిలీ చేసి చాహత్ బాజ్‌పాయ్‌కి ఛాన్స్ ఇచ్చారు. వికారాబాద్‌లో ప్రతీక్ జైన్ స్థానంలో దీపక్ తివారీని నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా అంకిత్‌ను జితేష్ వి పాటిల్ స్థానంలో తెచ్చారు. నారాయణపేట జిల్లాకు సిక్తా పట్నాయక్ స్థానంలో ప్రతీక్‌జైన్‌ను బదిలీ చేశారు.

### ప్రజావాణికి యువ అధికారులు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రజావాణి కార్యక్రమానికి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా డి. దివ్యను నియమించారు. అదనపు నోడల్ ఆఫీసర్‌గా ఎం సురేందర్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంతోష్‌బిఎంను దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా ఎం. హనుమంత రావును ప్రభుత్వం నియమించింది. ఆయనకు గోదావరి పుష్కరాల స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

## కేటీఆర్, హరీశ్‌రావువి
# అన్నీ అబద్ధాలే

110 టీఎంసీల నీటిని మాత్రమే అందుబాటులోకి తీసుకురావడం గత పాలకుల అసమర్థతకు నిదర్శనమని పొంగులేటి మండిపడ్డారు. ఎన్నికలకు ముందే బ్యారేజీలు కుంగిపోయాయని అన్నారు. ఆ తప్పిదాల నుంచి తప్పుకోవడానికే ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందన్న విషయం బహిరంగ రహస్యమేనని, అందుకే వారు ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇవ్వాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం దురదృష్టకరమని పొంగులేటి అన్నారు. తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడుతుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు.

## ముఖ్యమంత్రిగా కాకుండా
# పెద్దన్నలా కలిశాను

ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సమావేశానికి తాను ముఖ్యమంత్రిగా కాకుండా, ఆ యువ అధికారులకు ఒక పెద్దన్నగా వచ్చానని, యాంత్రికంగా కాకుండా పూర్తి భావోద్వేగ బంధంతో మాట్లాడానని ఆయన తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న యువ సోదర, సోదరీమణులను కలవడం గొప్ప అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.

ఈ నియామకాలకు సంబంధించి జరిగిన న్యాయపోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొందరు దుష్టశక్తులు ఈ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకు న్యాయవ్యవస్థ ద్వారా ప్రయత్నించాయని ఆరోపించారు. వారి టాలెంట్‌ను తక్కువ చేస్తూ, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారని విమర్శించారు. అయితే ప్రజా ప్రభుత్వం గట్టిగా నిలబడి, అదే న్యాయపోరాటంతో ఆ కుట్రలను ఛేదించిందని, అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపడం తనకు పూర్తి సంతృప్తినిచ్చిందని వివరించారు. ఈ విజయం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అత్యంత పేదరికం నేపథ్యం నుంచి, తల్లిదండ్రుల చెమట చుక్కల స్ఫూర్తితో ఈ యువత ఉన్నత స్థాయికి ఎదగడం అద్వితీయమైన అనుభూతినిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సొంత గడ్డకు సేవ చేసేందుకు వారు సిద్ధమవడం ఎంతో గర్వకారణమని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులపై సమాజంలో ఉన్న 'గరం, నరం, బేషరం' అనే నానుడిని ఈ యువ అధికారులు తమ పనితీరుతో తప్పు అని నిరూపించాలని ఆకాంక్షించారు. ఉద్యోగంలో చేరిన రోజున ఏ అంకితభావంతో ఉంటారో, ఉద్యోగ విరమణ చేసే రోజు వరకు అదే స్ఫూర్తితో పేదలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.

# సుద్దాలలో మానవత్వాన్ని చాటిన “98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్”

- ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.22 వేలు నగదు - 50 కిలోల బియ్యం అందజేత
- సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని దాతలకు ట్రస్ట్ విజ్ఞప్తి



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్నా8సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం,సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బాబన్న - బుజ్జక్క దంపతులు 40 రోజుల వ్యవధిలో మరణించడంతో వారి నలుగురు ఆడపిల్లలు అనాథలయ్యారు. ఈ విషాదాన్ని తెలుసుకున్న “98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్” సభ్యులు వెంటనే స్పందించి, గురువారం సుద్దాల గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి రూ.22,000 నగదు సహాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ మొత్తంలో ట్రస్ట్ తరఫున రూ.13,700, సభ్యులు, దాతల వ్యక్తిగత విరాళాలుగా రూ.8,300 సేకరించి మొత్తం రూ.22,000 అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హింగే శివం, నీలం శేఖర్, బాయి సుమన్ శర్మ, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉప సర్పంచ్ మహేష్, వార్డ్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి అండగా ఉంటామని తెలిపారు.సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే వారు ట్రస్ట్‌ను సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

# ఆధ్యాత్మికతతోనే మనసుకు శాంతి

- మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ తొలి చైర్మన్ : గొడిశెల రాజేశం గౌడ్
- కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రలో.... రాజేశం గౌడ్



కరీంనగర్ /జగిత్యాల (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషన్ తొలి ఛైర్మన్ రాజేష్ గౌడ్ కుటుంబ సమేతంగా తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆది కుంబేశ్వర స్వామి ఆలయం, సోమేశ్వర స్వామి ఆలయం, సారంగపాణి స్వామి ఆలయంలో వేదమంత్రాల నడుమ అర్చనలు చేశారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. ఆలయ ఏనుగు గజమాలతో ఆశీర్వదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే తిరుమంజరిలోని కళ్యాణ సుందరేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళనాడు ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం ఆలయ అధికారులు తగిన మర్యాదలు కల్పించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ, “భారతదేశం ఆధ్యాత్మిక సంపదకు నిలయమైన దేశం. కుంభకోణంలోని ఈ పుణ్యక్షేత్రాలు శతాబ్దాల చరిత్ర కలిగి భక్తులకు అపారమైన ఆత్మశాంతి ప్రసాదిస్తాయి. ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి కోసం స్వామివారి ఆశీర్వాదం కోరుకున్నాను. సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి నెలకొనాలని ప్రార్థించాను” అని తెలిపారు.

# కోరుట్ల-వేములవాడ ఫోర్‌లైన్ రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేస్తోంది

- కేంద్రం పేరుతో ప్రచారం చేయడం తగదు
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



చందుర్తి/ వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ,చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ మహిళ గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గృహప్రవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా స్థిర నివాసం కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేస్తున్నామని తెలిపారు.కోరుట్ల--వేములవాడ మధ్య 100 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే అమలవుతోందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.160 కోట్లకు పైగా నిధులు కేటాయించబడ్డాయని వెల్లడించారు.

వేములవాడ నుంచి రుద్రంగి, కథలపూర్ మార్గంగా సిరికొండ వరకు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో బ్యాంకుల రుణాలతో ఈ ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా మోత్కరావుపేట--చందుర్తి మార్గంలో రూ.15 కోట్లతో రహదారి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గతంలో కేంద్ర మంత్రిని కలిసిన వీడియోలను చూపిస్తూ ఈ రహదారి పనులను తామే మంజూరు చేయించినట్లు కొందరు చేస్తున్న ప్రచారం అసత్యమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం పేరుతో ప్రచారం చేయడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీ గ్రీన్ ఫీల్డ్ హైవే చాలా స్పెషల్

- ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 162 కిలోమీటర్ల నిర్మాణం
- తెలంగాణ, ఏపీని కలిపే యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అన్ని చోట్లా లేటెస్ట్ టెక్నాలజీ వినియోగం
- ప్రతి 2 కిలోమీటర్లకు 360 డిగ్రీలు కవర్ చేసేలా కెమెరా సీసీ కెమెరాలు, స్ట్రీట్ లైట్లకు సోలార్ విద్యుత్ వినియోగం
- మేలో ప్రధాని మోదీతో ప్రారంభానికి ఏర్పాట్లు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు నాలుగు లేన్లలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే(ఎన్హెచ్ 365 బీజీ) ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. లేటెస్ట్ టెక్నాలజీ వినియోగంతో పాటు మరెన్నో కొత్త అంశాలను ఈ హైవే పనుల్లో ఉపయోగిస్తున్నారు. ఎన్ హెచ్ 65, ఎన్హెచ్ 16ను కలుపుతూ రూ.4451.87 కోట్లతో 162 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మిస్తున్నారు. భారత్ మాల పరియోజన కింద హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ లో ఐదు ప్యాకేజీలుగా విభజించారు. తెలంగాణ పరిధిలో మూడు ప్యాకేజీలు (105.240 కిలోమీటర్లు), ఏపీలో రెండు ప్యాకేజీలు (56.890 కి.మీ.) ఉంది.2022లో పనులు ప్రారంభం కాగా, వేర్వేరు కారణాలతో పనులు ఆలస్యమయ్యాయి. ఎట్టకేలకు మున్నేరు మీద బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మరో రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి, మే మొదటి వారంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు హైవే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తగ్గనున్న దూరం, ప్రయాణ సమయం!

ఇప్పటి వరకు హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లేందుకు సూర్యాపేట, విజయవాడ మీదుగా 600 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ కొత్త హైవే వల్ల హైదరాబాద్, సూర్యాపేట, ఖమ్మం మీదుగా వైజాగ్ వెళ్లేందుకు 56 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు 3 నుంచి 4 గంటల ప్రయాణ సమయం తగ్గనుంది. మొత్తం స్లోప్ కలుపుకొని 30 మీటర్ల వెడల్పుతో ఈ హైవే నిర్మాణం జరుగుతోంది. ఒక వైపు 9 మీటర్ల చొప్పున రోడ్లు, మధ్యలో నాలుగున్నర మీటర్ల మీడియన్ ఉంటాయి. 18 చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో ప్రయాణించిన దూరాన్ని బట్టి ఎగ్జిట్ పాయింట్ దగ్గర టోల్ కట్ అవుతుంది. హైవేపైకి పశువులు రాకుండా యాక్సెస్ కంట్రోల్డ్ హైవేగా నిర్మిస్తున్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ల దగ్గర వాహనాల డ్రైవర్లు, ప్రయాణికులు రెస్ట్ తీసుకునేందుకు 6 ట్రక్బేలు సిద్ధం చేస్తున్నారు. డొంకదారులు, అంతర్గత రహదారుల దగ్గర అండర్ పాస్ లు, సాగునీటి కాల్వల దగ్గర 10 మేజర్ బ్రిడ్జిలు, 49 మైనర్ బ్రిడ్జిలు నిర్మించారు. ఒక వైపు రెండు లేన్లకు గాను 80, 100 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ గా నిర్ణయించారు.

## విల్లు ఆకారంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి..

ఖమ్మం నగరాన్ని ఆనుకొని వెళ్తున్న రైల్వే ట్రాక్ పై నుంచి ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీన్ని విల్లు ఆకారంలో నిర్మిస్తున్నారు. బౌ స్ట్రింగ్ గిర్డర్ బ్రిడ్జిగా దీన్ని వ్యవహరిస్తున్నారు. 52 మీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి 360 మెట్రిక్ టన్నుల బరువు ఉంటుంది. దీన్ని పూర్తిగా ఛత్తీస్గఢ్లోని భిలాయ్లో హైగ్రేడ్ స్టీల్ తో నాలుగు నెలల పాటు తయారుచేశారు. తర్వాత విడిభాగాలుగా తీసుకువచ్చి మళ్లీ ఇక్కడ వెల్డింగ్ చేస్తున్నారు. జాకీల సాయంతో క్రమంగా పైకి ఎత్తుతున్నారు. 11 మీటర్ల ఎత్తుండే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని కంప్లీట్ చేసేందుకు ఇంకా రెండు నెలలు పడుతుందని ఆఫీసర్లు చెబుతున్నారు. మార్చి నెలాఖరుకు ఒకవైపు నిర్మాణాన్ని కంప్లీట్ చేసి, రాకపోకలకు అనుమతి ఇస్తామంటున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా రైల్వే అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోంది. ప్రతి దశలో రైల్వే సేఫ్టీ టీమ్ తనిఖీలు చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే పనులు ముందుకెళ్తున్నాయి.

## రూల్స్ బ్రేక్ చేయకుండా సీసీ కెమెరాలతో చెక్..

162 కిలోమీటర్ల ఈ జాతీయ రహదారిపై ప్రతి రెండు కిలోమీటర్లకు 360 డిగ్రీలు కవర్ చేసే ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. ప్రతి కెమెరా ఒక కిలోమీటర్ దూరం వరకు వీడియోను రికార్డ్ చేస్తుంది. ఇన్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్తో ఈ కెమెరాలు 24 గంటలు పని చేస్తాయి. వాహనాలు ఓవర్ స్పీడ్ వెళ్లినా, బాగా నెమ్మదిగా వెళ్లినా, రాంగ్ రూట్ లో వెళ్లినా, సీటు బెల్ట్ పెట్టకపోయినా, హైవేపై వాహనం నిలిపి ఉంచినా ఆ వాహనాల ఫొటోలు తీస్తాయి. జూమ్ చేసినా వీడియో క్లారిటీ దెబ్బతినకుండా, వాహనాలు స్పీడ్ గా వెళ్తున్నా నెంబర్ ప్లేట్ కూడా రికార్డ్ అయ్యేలా హై రిజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలతో పాటు హైవే మధ్యలో ఏర్పాటు చేస్తున్న లైట్లకు కూడా పూర్తిగా సోలార్ ప్యానల్స్ బిగించారు. బయటి నుంచి విద్యుత్ అవసరం లేకుండా, సోలార్తోనే నడిచేలా వాటికి రీచార్జబుల్ బ్యాటరీలను బిగించారు. వేరియేబుల్ మెసేజ్ సైన్(వీఎంఎస్) బోర్డులను అక్కడక్కడ ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్, వెదర్, ట్రాఫిక్ డైవర్షన్ ఇన్ఫర్మేషన్, అలర్ట్ మెసేజ్లను ఈ సైన్ బోర్డుల్లో ప్రదర్శిస్తారు.

## అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్..

ఐదు ప్యాకేజీల్లోనూ అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్(ఏటీఎంఎస్) సెంటర్ ను ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో ఉండే సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి రియల్ టైమ్ ట్రాఫిక్ మూమెంట్ ను పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లపై మానిటర్ చేస్తారు. వాహనదారులు రూల్స్ బ్రేక్ చేస్తే సీసీ కెమెరాలు ఆటోమేటిక్గా రికార్డు చేసి, ఫొటోల రూపంలో ఏటీఎంఎస్ సెంటర్ కు పంపిస్తాయి. ప్రమాదం జరిగినా, వాహనం అనుకోకుండా ఆగిపోయినా ఈ సెంటర్ లోని ఎల్ఈడీ స్క్రీన్లపై అలర్ట్ చేసేందుకు పాప్ అప్ మెసేజ్ వస్తుంది.

హైవే ప్రారంభం తర్వాత అన్ని కెమెరాలు అన్ని చోట్లా కనిపించేలా చూడడంతో పాటు రాష్ట్ర పోలీసులకు వీటిని అనుసంధానం చేయాలని నిర్ణయించారు. దీంతో నేరుగా ట్రాఫిక్ చలానా జనరేట్ అయ్యేలా ఉపయోగించనున్నారు. ఇక యాక్సిడెంట్లు లేదా ట్రాఫిక్ మళ్లింపు సమయంలో ఉపయోగపడేలా ప్రతి 5 కిలోమీటర్లకు ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్ ను ఏర్పాటు చేశారు.

## రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేస్తాం..

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మొట్టమొదటి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే ఇదే. సంప్రదాయ హైవేల తరహాలో కాకుండా స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తూ ఈ హైవే నిర్మిస్తున్నాం. రోడ్ సేఫ్టీని క్లోజ్గా మానిటర్ చేసేలా చర్యలు తీసుకున్నాం. సీసీ కెమెరాలు, ఏటీఎంఎస్లు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ వాయిలేషన్స్ తగ్గుతాయి. రెండు నెలల్లో పనులన్నీ కంప్లీట్ చేసి, మే నెలలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నాం.

# మీ సెల్ పోయిందని భయం వద్దు

## పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు

- ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చు
- విజయవంతంగా పనిచేస్తున్న కేంద్ర టెలికాంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సీఈఐఆర్ పోర్టల్
- ఆన్లైన్లో ఫిర్యాదు చేసేందుకు అవకాశం





**మారుతున్న జీవన శైలికి అనుగుణంగా వచ్చిన అనేక మార్పుల్లో సెల్‌ఫోన్ ప్రధానమైంది. ప్రస్తుతం మనిషి సెల్‌ఫోన్ పైనే అన్నిరకాల పనులు చక్కబెడుతున్నారు. ఏదైనా దరఖాస్తు చేయాలన్నా, డబ్బుల లావాదేవీలు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడాల్సి వస్తుంది. స్మార్ట్‌ఫోన్ లేనిదే పని కాని పరిస్థితి. ఈ నేపథ్యంలో సెల్‌ఫోన్ పోతే... దాన్ని ఎలా గుర్తించాలో తెలియక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుంచి కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఈఐఆర్ ప్రత్యేక అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్ ఎక్కడ ఉందో సులభంగా గుర్తించవచ్చు. ఈ ప్రత్యేక యాప్ ఎలా పని చేస్తుందో తెలుసుకుందాం.**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) వేలకు వేలు ధారపోసి కొన్న స్మార్ట్‌ఫోన్ పోయినా, ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం. ఫోన్‌లో విలువైన సమాచారం అగంతకుల చేతికి చేరితే ఎలా అనే భయాందోళనలు మొదలవుతాయి. కొంతకాలంగా సెల్‌ఫోన్ల చోరీలు పెరిగిపోతున్నాయి. ఫోన్ పోగొట్టుకున్న వారంతా పోయిన ఫోన్ కన్నా అందులో ఉండే డేటా కోసం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ రోజుల్లో విద్య, వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్యం, బ్యాంకింగ్, రాజకీయం ఇలా ప్రతి సమాచారాన్ని సెల్‌ఫోన్ నుంచే నిర్వహిస్తున్నారు. కరోనా తర్వాత డేటా వినియోగం పెరిగింది. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు స్మార్ట్‌ఫోన్ వినియోగం ముమ్మరంగా పెరిగింది. ఈ క్రమంలో తమ వ్యక్తిగత, ఆఫీస్‌ల సమాచారాన్ని సాఫ్ట్ కాపీల రూపంలో సెల్‌ఫోన్లలో భద్రపరుచుకుంటున్నారు. ఒకమాటలో చెప్పాలంటే దైవందిన జీవితంలో ఫోన్ కీలకంగా మారింది. అంతటి కీలకమైన ఫోన్ పోగొట్టుకుంటే లేదా చోరీకి గురైతే పరిస్థితి ఏంటి? అంతటి కీలకమైన స్మార్ట్‌ఫోన్ పోయినా.. పోగొట్టుకున్నా.. అందులో డేటా చోరీకి గురైనా పలు సున్నితమైన విషయాలు బయటికి వచ్చే ప్రమాదం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని టెలికాం మంత్రిత్వ శాఖ సీఈఐఆర్ పేరుతో రూపొందించిన పోర్టల్ ఇప్పటికే విజయవంతంగా పని చేస్తోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పోలీసు శాఖలతో కలిసి వేల ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసింది. మన ఫోన్ పోతే పదే పదే పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్లైన్ ద్వారానే ఈ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చు. అయితే దీనికి మనం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా రసీదు నంబరును ఎంటర్ చేయాల్సి ఉంటుంది. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఆన్లైన్లోనూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించాయి. అలా వచ్చే రసీదు నంబరును ఎంటర్ చేసి సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చు.

## సీఈఐఆర్ పనేంటి..

కేంద్ర టెలికాంమంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన సెంట్రల్



ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఒక కేంద్రీకృత వ్యవస్థ. దాని ప్రధాన పని పోగొట్టుకున్న, చోరీ అయిన ఫోన్లను బ్లాక్ చేయడంతో పాటు లొకేషన్ ను గుర్తించడం జరుగుతుందని పలువురు పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. దేశంలోని అన్ని టెలికం కంపెనీల డేటాబేస్ తో ఈ పోర్టల్ అనుసంధానమై ఉంటుందన్నారు. ఒక్కసారి మీ పోయిన ఫోన్ ఐఎంఈఐ నంబరును పోర్టల్ లో ఎంటర్ చేయగానే దేశంలోని అన్ని నెట్వర్క్ లలో ఫోన్ పని చేయడం ఆగిపోతోంది.

## ఫిర్యాదు ఎలా చేయాలి..

మీ ఫోన్ పోయినా, చోరీకి గురైనా వెంటనే టెలికం ఆపరేటర్ కు ఫోన్ చేసి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. ఇది మీ నంబరు దుర్వినియోగాన్ని అడ్డుకుంటుంది. ఆ తర్వాత పోలీసు విభాగం వెబ్సైట్ లో గానీ, యాప్ లో గానీ పోలీస్ స్టేషన్ ‘ఇ-ఎఫ్ఐఆర్’లో ఫైలు చేయాలి. ఆన్లైన్ లో అవకాశం లేని వారు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలి. ఆ తర్వాత ఫిర్యాదు డిజిటల్ ప్రతిని భద్రపరుచుకోవాలి. ఎఫ్ఐఆర్ అయ్యాక ఆన్లైన్ పోర్టల్లోకి వెళ్లాలి. బ్లాక్ స్టోలెన్, లాస్ మొబైల్ ఆప్షన్ ను ఎంచుకోవాలి. పోర్టల్లో మొబైల్ ఫోన్ మోడల్ నంబరు, ఐఎంఈఐ నంబరు, కొనుగోలు చేసిన బిల్లు ఉంటే దానిని, పోలీసు ఫిర్యాదు రసీదును అప్లోడ్ చేయాలి. ఈ వివరాలన్నీ నమోదు చేయగానే మీ ఫోన్ పని చేయకుండా బ్లాక్ అవుతుంది. వేరే సిమ్ ఎవరైనా ప్రయత్నించినా పని చేయదు. అలా చేసిన వెంటనే పోలీసులకు, పోర్టల్ కు అలర్ట్ వస్తుంది. దీంతో పోలీసులు ఆ ఫోన్ ను రికవరీ చేయడానికి అవకాశం కలుగుతుంది.

## ప్రయోజనాలివే..

ఫోన్ పోయినట్లు ఫిర్యాదు చేయగానే ఫోన్ బ్లాక్ అయి అందులోని డేటా చోరీ కాకుండా కాపాడుతుందన్నారు. బ్యాంకుల యాప్లు, వ్యక్తిగత సమాచారానికి భద్రత లభిస్తుందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలు వేల ఫోన్లను ఈ పోర్టల్ సాయంతో గుర్తించి బాధితులకు అందజేశాయన్నారు. పాత ఫోన్లు కొనేవారు ఈ పోర్టల్ ద్వారా అది చోరీ చేసిందా లేదా అనేది తెలుసుకోవచ్చు అని తెలిపారు.

### రూ. 4 లక్షల 50 వేల విలువైన 23 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన సీఐ రాజశేఖర్ రెడ్డి, డిఐ రవి

పోగొట్టుకున్న రూ.4 లక్షల 50 వేల విలువైన 23 మొబైల్ ఫోన్లను బాధితులకు కే.పీ.హెచ్.బీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రవిలు మంగళవారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి, డిఐ రవిలు మాట్లాడుతూ చోరికి గురైన, పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఆధారంగా ఫోన్లను కనుక్కొని చోరీ గురైన ప్రాంతాల నుంచి రికవరీ చేసి సదరు ఫోన్లను బాధితులకు అందజేసినట్లు వారు తెలిపారు.

# ఆకస్మికంగా ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా! అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు


# జిల్లా అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్ నియామకమయ్యారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ఫైజాన్ అహ్మద్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి పూల మొక్క అందించారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు బదిలీ పై నియమితులయ్యారు.

# కొత్త మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలి

## ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) జిల్లాలో మూడు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సోమారం గ్రామంలో పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మూడు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కౌన్సిలర్ తో పాటు కాంగ్రెస్ బిజెపి కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మూడు మున్సిపాలిటీల లో గెలుపొందిన మూడు పార్టీల కౌన్సిలర్లకు పెద్దమ్మ తల్లి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఎల్లంపేట అలియాబాద్ మూడు చింతలపల్లి మున్సిపల్ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎల్లంపేట చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ ఎల్లంపేట అభివృద్ధికి తోటి కౌన్సిలర్లతో కలిసి అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు భాస్కర్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి దయానంద్ యాదవ్ , కౌన్సిలర్స్ సురేష్ రెడ్డి, నిషితా రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, కుమార్ వరలక్ష్మి, మాజీ సర్పంచ్, కరుణాకర్ బి ఆర్ ఎస్ నేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి స్వామి నేతృత్వంలో రామగుండం కార్పొరేషన్ సంపూర్ణ అభివృద్ధి

## : భాషబోయిన వాసు మేయర్ కి శుభాకాంక్షలు తెలిపిన వాసు



గోదావరిఖని ( ప్రశ్న న్యూస్ ) రామగుండం కార్పొరేషన్ మేయర్ గా మహంకాళి స్వామి గురువారం పదవి బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో ప్రముఖ క్రీడాకారుడు , పెద్దపల్లి జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి భాషబోయిన వాసు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన వాసు, మహంకాళి స్వామి నిరంతరం ప్రజల కోసం తపించే మనసున్న నాయకుడు అని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధిని కోరుకునే వ్యక్తి రామగుండం మేయర్ మహంకాళి స్వామి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో రామగుండం బల్దియా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వాసు ఆశాభావం వ్యక్తం చేశారు. రామగుండంలోని అన్ని డివిజన్లు సంక్షేమం, అభివృద్ధి జోడు ఎడ్లుగా సాగుతాయని చెప్పారు.

# అన్నమయ్య జిల్లాలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' విస్ఫోటనం

- చౌడేపల్లిలో రూ. 20.70 లక్షల విలువైన 'కూల్-లిప్' స్వాధీనం :ఎస్పీ ధీరజ్ కునుబిల్లి
- మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న జిల్లా యంత్రాంగం
- చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ గా కూల్ లిప్స్ స్వాధీనం
- మదనపల్లిలో 150 మంది పోలీసులతో కార్డన్ అండ్ సెర్చ్; 24 వాహనాల సీజ్

మదనపల్లి (ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్త డ్రగ్ నిర్మూలన స్పెషల్ డ్రైవ్ 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసులు భారీ విజయాన్ని నమోదు చేశారు. ఈరోజు మదనపల్లి లోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లాలో జరుగుతున్న ముమ్మర తనిఖీల వివరాలను వెల్లడించారు.

ఎస్పీ వెల్లడించిన కీలక అంశాలు.

### చౌడేపల్లిలో భారీ రికవరీ,

ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులలో సుమారు రూ. 20,70,000/- (ఇరవై లక్షల డెబ్బై వేల రూపాయలు) విలువైన భారీ మొత్తంలో నిషేధిత 'కూల్-లిప్' పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ప్రకటించారు. మత్తు పదార్థాల సరఫరా వెనుక ఉన్న నెట్వర్క్ను ఛేదించడంలో ఇది కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.

### మదనపల్లిలో నాకాబందీ..

మదనపల్లి టౌన్లోని నీరుగట్టువారిపల్లి, కాట్లాటపల్లి రోడ్డు రామిరెడ్డి లేఅవుట్ ప్రాంతాల్లో అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి పర్యవేక్షణలో 150 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించాం. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సాయంతో ప్రతి ఇంటిని, అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని తెలిపారు.



### నిబంధనల ఉల్లంఘనపై చర్యలు..

రికార్డులు సరిగా లేని 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నాం.రౌడీ షీటర్లు, సస్పెక్ట్లను పిలిపించి వారి ప్రవర్తనపై గట్టి హెచ్చరికలు జారీ చేశాం.చిన్న దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చాం; పునరావృతమైతే కఠిన కేసులు నమోదు చేస్తాం అన్నారు.గంజాయి, సింథటిక్ డ్రగ్స్ లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల సరఫరాలో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో నిఘా పెంచాం. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం" అని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ భారీ ఆపరేషన్లలో ప్రతిభ కనబరిచిన చౌడేపల్లి మదనపల్లి పోలీసు సిబ్బందిని, ఈగల్ టీం సీఐ వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పేదవారి ఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

## మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్





మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) పేదవారి ఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమని 6వ వార్డు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్అన్నారు. మేడ్చల్ డివిజన్ పరిధిలోని 6వ వార్డులో నిర్మించుకున్న రెండు ఇందిరమ్మ ఇండ్లను మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా ఇండ్లను నిర్మించుకున్న చెలిమి మల్లేష్ సుభద్ర, వినయ్ వినోద్ శ్రీలేఖ, దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మణికంఠ గౌడ్ బహుమతిగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ మాట్లాడుతూ సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న ఆశలు ప్రతి ఒక్కరికి ఉంటాయని, అయితే ఆ ఆశలు కేవలం సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, పేదవారి జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని తెలిపారు. 6వ వార్డుకు అడుగగానే 60 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, హరి వర్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రామన్న గారి మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. 60 ఇండ్లను పేదవారికి తన చేతుల మీదుగా అందజేయడం ఆనందంగా ఉందని మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వఇ ఎంపీటీసీ రమేష్, సూరి, శ్రీనివాస్, రాములు, దర్శన్, అంజి, పంజగరి శ్రీనివాస, మోనార్కు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న నరాలకు ఆధునిక శస్త్ర చికిత్స ద్వారా ఊరట

## -మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు
## -యశోద హాస్పిటల్ వైద్యులు పి. ప్రకాష్




నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి. ప్రకాష్ వెల్లడించారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం. ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు . అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు. ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు..ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. . ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు. సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు. ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు .నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం,చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం , మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం , పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడం లో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారు.చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు,స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చన్నారు.చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని, తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం, కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు . ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన హరి వర్ధన్ రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చడం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అన్నారు.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో బస్తీ నివాసి సాలగ్రామ వనజ సుదర్శన్ దంపతులకు మంజూరైన రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగిందిలి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,మేడ్చల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడికొప్పు రంజిత్ ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,కాలేరు శ్రీకాంత్ వంజరి,మరిగల బాబు,పత్తి శంకర్,నాగేష్,వేముల రంజిత్ రెడ్డి,చీర్ల ఆకాష్ కురుమ గార్లతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితర నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం,ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది,ఇందిరమ్మ రాజ్య పాలన అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదేనని ప్రభుత్వ సంకల్పం అని పేర్కొన్నారు..గతంలో ఇందిరా గాంధీ పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో,నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు.సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి తెలిపారు.

## అప్పన్న దేవస్థానం అభివృద్ధికి

# సంపూర్ణ సహకారం

**ప్రహ్లాద మండపం స్వాధీనం చేసుకోండి**

**ప్రభుత్వ సహకారంతో దేవస్థానం భూములు పరిరక్షణ సాధ్యం**

**ఈవో జే వెంకట్రావు కు గంట్ల సత్కారం వినతి**

**సానుకూలంగా స్పందించిన ఈవో**



సింహాచలం (ప్రశ్న న్యూస్) సింహాచలం దేవస్థానం కు నూతన ఈవోగా నియమితులైన వెంకటరావును గురువారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,ప్రత్యేక ఆహ్వానితులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్ యార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొండ దిగువన కార్యాలయంలో ఈవోను కలుసుకున్న అనంతరం దేవస్థానం కు చెందిన పలు అంశాలకు సంబంధించి గంట్ల శ్రీనుబాబు చర్చించారు. నగరంలోని జగదాంబ జంక్షన్ లో ప్రహ్లాద కళ్యాణ మండపం స్వాధీనానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని నూతన ఈవోను కోరారు. గతంలో ఇదే అంశంపై తాను పలు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశామని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ప్రభుత్వంలో ఇతర పెద్దల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అయితే సుదీర్ఘకాలం నుంచి సిఐఎస్ఎఫ్ ఆ మండపం ఖాళీ చేయకపోవడం వల్ల దేవస్థానంకు పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోయిందని ఈవోకు వివరించారు.. గతంలోనే 7.22 కోట్లు అద్దె చెల్లించాలని. ఇప్పుడు ఆ మొత్తం మరింత పెరిగి ఉంటుందన్నారు.కాబట్టి కళ్యాణ మండపం అద్దె మొత్తం తో పాటు పూర్తిగా స్వాధీనానికి ప్రయత్నించాలని కోరారు.. అలాగే సింహాచలం దేవస్థానం కు చెందిన మధురవాడతోపాటు పలు ప్రాంతాల్లో భూములు పరిరక్షణకు కృషి చేయాలని విన్నవించారు. సింహాచలం దేవస్థానం అభివృద్ధికి తమ పరిధి మేరకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు..అయితే ఆయా అంశాలపై ఈవో వెంకట్రావు సానుకూలంగా స్పందించినట్లు గంట్ల శ్రీను బాబు చెప్పారు. ఇప్పటికే కొన్ని అంశాలు తమ సిబ్బంది ద్వారా తెలుసు కున్నట్లు చెప్పారు. కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తొలుత నూతన ఈవో వెంకటరావును గంట్ల శ్రీనుబాబు బాబు ఘనంగా సత్కరించారు.

# దేశంలో కులాలను సృష్టించింది కాంగ్రెస్ పార్టీనే

**- ప్రపంచాన్ని చూడకముందే పసిపాప ప్రాణం తీసిన కులవివక్ష**

**- కమలహాసన్‌ను మించి నటిస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్**

**- పసిపాప మృతిపై మేధావులు..పాలకులు ఎందుకు స్పందిస్తలేదు**

**- పసిపాప మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలే**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని( ప్రశ్న న్యూస్) కులాలకు సృష్టికర్త కాంగ్రెస్ పార్టీ అని దేశంలో కులాలను పుట్టించిన ఆ పార్టీ మనుషులను మనుషులుగా చూడటం లేదని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నాగకర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న దేవాలయంలో దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన కుటుంబంపై కులవివక్షతో దాడి చేసి రెండు నెలల పసిగుడ్డు మృతికి కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్ తో గురువారం మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్టీఓ కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మౌనిక దంపతుల కూతురు బేబీ మౌనిక ప్రపంచాన్ని చూడకముందే కులవివక్ష ఆ పసిపాప ప్రాణం తీసిందన్నారు. ఈ ఘటన మనం ఏ దశాబ్దంలో ఉన్నామో అర్థం కావడం లేదని, ఇంకా అనాగరికతలోనే ఉన్నామా అనే ఆలోచన కలుగుతుందని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అప్పుడు తన నైజాన్ని చూపుతుందని, ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయన్నారు. 1991 చుండూరులో కులాలకు కులాలకు మధ్య జరిగిన తగువులాటలో దళితులు చనిపోయారని, తాజాగా నల్గొండ జిల్లాలో రాజేష్ అనే యువకుడు లాకప్ డెత్‌లో చనిపోతే అక్కడ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రక్షిస్తూ సంఘటనకు బాధ్యుడిని చేస్తూ బీసీ సామాజిక వర్గానికి చెందిన సీఐని సస్పెండ్ చేశారని ఆయన వివరించారు. ఓసీలను రక్షిస్తూ బీసీ, ఎస్సీ ఎస్టీలను ఇబ్బందులకు ఎలా గురి చేస్తున్నారో నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటనే అర్థం అవుతుందన్నారు. మంథని ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే ఎవరు చనిపోయినా తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగ కన్నా బాధపడ్డారని, ఏడ్చి కమలహాసన్‌ను మించి వ్యవహరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24నెలలో 48మందిచనిపోయారని వారికి కనీసం పరిహారం అడుగడానికి అవకాశం లేకుండా పోలీసులు మార్చురీ పడేస్తున్నారని, రక్తం కనబడకుండా సర్ఫ్ వేసి కడిగి ఆనవాళ్లు లేకుండా మంథని ఎమ్మెల్యే ఘనకీర్తి సాధించాడన్నారు. కులాలను పుట్టించిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కులాల మధ్య వైశమ్యాలను లేపడం అవమానపర్చడం సాధారణమైందన్నారు. సీఎంగా హోం మినిష్టర్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ఈ సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యక్షంగా ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేయకుండా కాపాడటం, చనిపోయిన వారి కుటుంబంపై కేసులు పెట్టించడం, వాళ్లకు వాళ్లే గలాటా సృష్టించి మళ్లీ దానిని బాధితులను బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలలలో ఇలాంటి ఘటనలే జరుగుతాన్నాయని, పోలీసులు పూర్తిగా కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బారత రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలేదు అవమానస్తూనే ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో దేశంలో ఉన్న మేధావులుగా చెలామణి అవుతు కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్న వాళ్లు ఇలాంటి ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రెండు నెలల పసిపాప చనిపోతే ఎందుకు మాట్లాడటంలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రజక బిడ్డ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన అమ్మాయిని పెండ్లి చేసుకుని ఆదర్శంగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీకి కండ్లు మండాయన్నారు. రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ కులాలు అంటే తెలియని అన్నాడని, ఇలాంటి సంఘటనలపై స్పందించాలని ఆయన హితవు పలికారు. పసిపాప మృతిలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు...

## సిఎంఓ పేరుతో ప్రభుత్వ అధికారుల నుంచి వసూళ్లు...

# సీరియల్ మోసగాడు అరెస్ట్

**- వేములవాడ ఏ.ఎస్పీ : రుత్విక్ సాయి**

**- చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ, బోయినిపల్లి పోలీసులకు ఏ.ఎస్పీ ప్రశంసలు**

**-మిడ్ మానేరు డీఈఈ కి కాల్ చేసి పట్టుబడ్డ మోసగాడు**

వేములవాడ (ప్రశ్న న్యూస్) సిఎంఓ(ముఖ్యమంత్రి కార్యాలయం) కార్యాలయ అధికారిగా నటిస్తూ ప్రభుత్వ అధికారులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని బోయినిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఇప్పటికే పలు జిల్లాల్లో 10కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి తెలిపారు.

### నిందితుని వివరాలు

రాయబండి సూర్య ప్రకాష్ చారి (45), తండ్రి భాస్కరాచారి, కుంట్లూర్ గ్రామం,హయత్‌నగర్ మండలం,రంగారెడ్డి జిల్లా నివాసి.రామోజీ ఫిలిమ్ సిటీ సమీపంలోని ఓ ప్రైవేట్ సంస్థలో ఆఫీస్ బాయ్‌గా పనిచేసేవాడు. గుర్రపు పందేలపై బెట్టింగ్ అలవాటు కారణంగా అప్పుల్లో కూరుకుపోయి, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఇంతకుముందు హయత్‌నగర్ పరిధిలో మూడు మోటార్ సైకిళ్లు దొంగిలించిన కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం, కొత్త తరహా మోసాలకు పాల్పడ్డాడు.

### మోసం విధానం

జైలు నుంచి విడుదలైన తర్వాత తాను సిఎంఓ కార్యాలయంలో పని చేస్తున్నానని చెప్పుకుంటూ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు ఫోన్ కాల్స్ చేసేవాడు. వార్తాపత్రికలు, ఇతర మార్గాల ద్వారా అధికారుల ఫోన్ నంబర్లు సేకరించి, “అందరూ డబ్బులు చెల్లిస్తున్నారు, మీరు కూడా పంపాలి. లేదంటే అధికారిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది” అంటూ బెదిరించేవాడు. ఫోన్‌పే ద్వారా డబ్బులు తన ఖాతాకు పంపాలని ఒత్తిడి తెచ్చేవాడు. వసూలైన మొత్తాన్ని గుర్రపు పందేల బెట్టింగ్‌లో ఖర్చు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### పలు కేసులు నమోదు

హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు, సనత్‌నగర్‌లో ఒక కేసు, సిద్ధిపేటలో రెండు కేసులు, జగిత్యాలలో ఒక కేసు నమోదు కాగా, పలుమార్లు అరెస్టై జైలుకు వెళ్లిన చరిత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

### బోయినిపల్లిలో అరెస్ట్

ఫిబ్రవరి 23, 2026న మిడ్ మానేరు ప్రాజెక్టు డీఈఈ రఘుపతికి ఫోన్ చేసి సిఎంఓ కార్యాలయం పేరుతో డబ్బులు



డిమాండ్ చేశాడు. అప్రమత్తమైన అధికారి పోలీసులను సంప్రదించడంతో కేసు నమోదు చేసి సాంకేతిక ఆధారాలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు, డబ్బులు స్వీకరించేందుకు కొదురుపాకకు వస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ రమాకాంత్, కానిస్టేబుళ్లు కోటి, అచ్యుత్, వెంకటేష్, తేజలను ఏఎస్పీ అభినందించారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యంతో

# మోడల్ స్కూల్లో ప్రవేశాలు

**- దరఖాస్తు కు చివరి రోజు ఈనెల 28**

**- గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా మోడల్ స్కూల్**

**- విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- బోయినిపల్లి మోడల్ స్కూల్ / కళాశాల ప్రిన్సిపాల్ : ఎరువ రఘునాథ్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ వరకు మాత్రమే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు.అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరి విద్యార్థులకు రూ.200, బీసీ, ఎస్సీ,ఎస్టీ,పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి రూ.125 పరీక్షా రుసుము నిర్ణయించినట్లు తెలిపారు.


### ఆర్టీసీ రవాణా సౌకర్యం అందుబాటులో

విద్యార్థుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుండి మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. కరీంనగర్,వేములవాడ ప్రాంతాల నుంచి కొదురుపాక, బావుపేట, విలాసాగర్, అయ్యోరుపల్లి,రత్నంపేట, రామన్నపేట, దేశాయిపల్లి, స్తంభంపల్లి మార్గాల మీదుగా బస్సు సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. స్కూల్ నుండి గంగాధర, అనంతపల్లి వరకు కూడా రాకపోకలు ఉంటాయని వివరించారు.అర్హులైన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ రఘునాథ్ పేర్కొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ గా రెండోసారి శ్రీనివాస్ రెడ్డి నియామకం హర్షణీయం

**- టియుడబ్ల్యుజె యూనియన్ జిల్లాధ్యక్షులు : దండి సంతోష్ కుమార్**





వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి రెండవ సారి నియమితులవడం పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మీడియా రంగంలో విశేష అనుభవం, పారదర్శకత, విలువలతో పనిచేసే కె. శ్రీనివాస్ రెడ్డి గారికి మరోసారి బాధ్యతలు అప్పగించడం జర్నలిస్టు సమాజానికి గర్వకారణం. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నాం. జర్నలిస్టుల శిక్షణ, సంక్షేమం, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు.అలాగే, జిల్లాస్థాయి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో అకాడమీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కె. శ్రీనివాస్ రెడ్డికి టీయూడబ్ల్యూజే రాజన్న సిరిసిల్ల జిల్లా యూనిట్ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశభక్తి,నాయకత్వం - నేతాజీ జీవితం ఒక ప్రేరణ

**- నేతాజీ స్ఫూర్తితో విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి**

**- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రాధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**

**- నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు - బహుమతులు ప్రధానం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశభక్తి వాతావరణంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. “భారత స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ పాత్ర” అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ స్వాతంత్ర్య ఉద్యమంలో సాహసోపేత నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. భారత జాతీయ సైన్యాన్ని నిర్మించి దేశ విముక్తి కోసం ఆయన చేసిన పోరాటం యువతకు చిరస్మరణీయమని అన్నారు. నేతాజీ చూపిన ధైర్యం, కర్తవ్యనిష్ఠ ప్రతి విద్యార్థి జీవితంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.దేశం కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో జాతీయ చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు నేతాజీ జీవితం మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి భూమి రెడ్డి, నేతాజీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఎడపల్లి వంశీతో పాటు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో న్యాయ సేవల మెరుగుదలకు మరో అడుగు

**- అదనపు కోర్టు కోసం వినతి - ప్రజలకు త్వరితగతిన న్యాయం కోసం మెట్ పల్లి బార్ అసోసియేషన్ కృషి**

మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,మెట్‌పల్లి పట్టణంలో పెరుగుతున్న కేసుల భారం దృష్ట్యా అదనపు కోర్టును మంజూరు చేయాలని కోరుతూ మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి యార రేణుకతో పాటు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గోవర్ధన్ రెడ్డిలను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ప్రస్తుతం మెట్‌పల్లి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులు అధిక సంఖ్యలో ఉండటంతో న్యాయవిచారణలు ఆలస్యమవుతున్నాయని వారు వివరించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలంటే అదనపు కోర్టు అత్యవసరమని ప్రతినిధులు స్పష్టం చేశారు. అదనపు కోర్టుల ఏర్పాటుపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని హైకోర్టు అధికారులు హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తొగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# ‘ది కేరళ స్టోరీ 2’ విడుదలపై కేరళ హైకోర్టు స్టే..

## సెన్సార్ బోర్డు తీరుపై తీవ్ర ఆగ్రహం

బాలీవుడ్ నుంచి రాబోతున్న వివాదాస్పద చిత్రం ‘ది కేరళ స్టోరీ 2’ సినిమా విడుదలను నిలిపివేస్తూ కేరళ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా.. విడుదలకు ఒక్కరోజు ముందు ఈ చిత్రంపై స్టే విధిస్తూ సెన్సార్ బోర్డు తీరుపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. ది కేరళ స్టోరీ 2 చిత్రానికి సర్టిఫికేట్ మంజూరు చేసే సమయంలో సెన్సార్ బోర్డు తన విచక్షణను సరిగ్గా ఉపయోగించలేదని, మతపరమైన అంశాలతో పాటు సామాజిక సామరస్యానికి భంగం కలిగించే అంశాల విషయంలో పాటించాల్సిన కనీస మార్గదర్శకాలను కూడా సెన్సార్ బోర్డ్ పట్టించుకోలేదని కోర్టు అభిప్రాయపడింది. ఈ సినిమా కేరళ రాష్ట్రాన్ని కించపరిచేలా ఉండడమే కాకుండా, తప్పుడు ప్రచారంతో మతాల మధ్య చిచ్చు పెట్టే అవకాశం ఉందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేయగా.. కేరళ పేరును వాడుతూ రాష్ట్రానికి సంబంధం లేని కథను చూపించడంపై కోర్టు కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది.

కేరళ రాష్ట్రం మత సామరస్యానికి ప్రతీక అని, అయితే ఈ చిత్రంతో రాష్ట్రంలో ఏదో విపత్తు జరిగిపోతోందనే తప్పుడు సంకేతాలు పంపిస్తోందని జస్టిస్ బెచు కురియన్ థామస్ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సినిమా సర్టిఫికేషన్‌ను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని.. పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై రెండు వారాల్లోగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సెన్సార్ బోర్డును కోర్టు ఆదేశించింది. మరోవైపు, హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ చిత్ర నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# తక్కువ రన్‌టైంతో రాబోతున్న ‘విష్ణు విన్యాసం’.. శ్రీవిష్ణు హిట్టు కొట్టేనా.?



టాలీవుడ్ యంగ్ హీరో, ‘కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్’ శ్రీవిష్ణు ప్రస్తుతం వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం ‘విష్ణు విన్యాసం’ ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా రన్‌టైమ్ కేవలం 1 గంటా 59 నిమిషాలు మాత్రమే ఉంటుందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించడంతో ప్రస్తుతం ట్రేడ్ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సాధారణంగా కామెడీ ఎంటర్‌టైనర్లకు తక్కువ రన్‌టైమ్ ఉండటం పెద్ద ప్లస్ పాయింట్ అవుతుందని, ఇది ప్రేక్షకులను ఎక్కడా బోర్ కొట్టించకుండా కథలో లీనమయ్యేలా చేస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.(ఇక సినిమా కంటెంట్ విషయానికొస్తే, ఫస్ట్ హాఫ్ మొత్తం యువతను ఆకట్టుకునేలా యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగుతుందని, సెకండ్ హాఫ్ మాత్రం హృదయానికి హత్తుకునే ఫ్యామిలీ ఎమోషన్స్ చుట్టూ తిరుగుతుందని శ్రీవిష్ణు స్వయంగా వెల్లడించారు. ఇప్పటికే ‘సామజవరగమన’, ‘ఓం భీమ్ బుష్’ వంటి బ్లాక్‌బస్టర్లతో మంచి ఫామ్‌లో ఉన్న శ్రీవిష్ణు, మరోసారి అదే తరహా వినోదాత్మక చిత్రంతో రాబోతుండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి. మరో విశేషమేమిటంటే, అదే రోజు విడుదల కావాల్సిన ఆయన మరో సినిమా ‘మృత్యుంజయ్’ మార్చి 6కి వాయిదా పడటంతో ‘విష్ణు విన్యాసం’ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద సొంత పోటీ తప్పి సోలో రిలీజ్ దక్కినట్లయింది. వాస్తు పిచ్చి ఉన్న ఓ యువకుడి కథాంశంతో సాగే ఈ వినోదాత్మక చిత్రం శ్రీవిష్ణు ఖాతాలో మరో హిట్ చేరుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# అన్నపూర్ణలో మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీ



అన్నపూర్ణ స్టూడియో ఆధ్వర్యంలో సాంకేతికపరంగా భారతీయ సినీరంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున, నిర్మాత శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్‌లో ‘ఏ అండ్ ఎమ్’ మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని బుధవారం ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ప్రారంభించారు. ‘వారణాసి’లోని కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ ద్వారా తెరకెక్కించినట్లు ఆయన వెల్లడించారు. హాలీవుడ్‌లో ప్రఖ్యాత మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ ఈ ల్యాబ్‌కు సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నది. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ‘భారతీయ సినీ ప్రయాణంలో ఇదొక కీలక ఘట్టం. ప్రపంచస్థాయి కథలను చెప్పాలని భారతీయ దర్శకులు కలలు కంటున్నారు. అయితే వారికి అత్యాధునిక సాంకేతిక వసతుల కొరత ఉంది. ఇప్పుడు హైదరాబాద్‌లో ఈ ల్యాబ్ అందుబాటులోకి రావడం వల్ల ఎపిక్ అడ్వెంచర్ నుంచి సైన్స్ ఫిక్షన్ డ్రామాల వరకు ఎన్నో కథలను సులభంగా తెరకెక్కించవచ్చు’ అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మిహిరా ల్యాబ్‌ను తీర్చిదిద్దామని నిర్మాత శోభు యార్లగడ్డ తెలిపారు. భారతీయ సినిమాలో 50 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సదుపాయాన్ని ప్రారంభించారు.

# ఒక్కటైన విజయ్-రష్మిక..

### రాజస్థాన్‌లో అంగ రంగ వైభవంగా వివాహం!



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఎట్టకేలకు వివాహబంధంతో ఒక్కటయ్యినట్లు తెలుస్తుంది. గత కొంతకాలంగా వీరిద్దరి రిలేషన్‌షిప్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, నేడు ఉదయం 10.10 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా రష్మిక మెడలో విజయ్ మూడుముళ్లు వేశారని సమాచారం (ఫైల్ ఫొటో ఏఐ). ఈ వివాహ వేడుక రెండు భిన్న సంస్కృతుల కలయికగా అత్యంత వైభవంగా జరుగుతోంది. ఉదయం విజయ్ కుటుంబ సంప్రదాయం ప్రకారం హిందూ పద్ధతిలో పెళ్లి వేడుక పూర్తికాగా, సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ ఆచారాల ప్రకారం మరోసారి వివాహం జరగనుంది. ఈ వేడుక కోసం ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు ఇప్పటికే ఉదయ్‌పూర్ చేరుకున్నారు. పెళ్లికి ముందు జరిగిన సంబరాల్లో భాగంగా ఈ జంట ‘విరోష్ ప్రీమియర్ లీగ్’ పేరుతో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బుధవారం జరిగిన హల్దీ వేడుకలకు సంబంధించిన ఫోటోలను కూడా ఈ జంట ఇన్‌స్టా వేదికగా పంచుకోవడంతో అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. తమ అభిమాన నటులు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టడంతో నెటిజన్లు ‘విరోష్’ జంటకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఉదయ్‌పూర్‌లో సన్నిహితుల మధ్య జరిగిన ఈ వివాహం అనంతరం, మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో సినీ ప్రముఖులు, రాజకీయ నేతల కోసం భారీ వెడ్డింగ్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు.



### కాలంతో కలిసి

# ప్రయాణం

‘వారణాసి’ సినిమా గురించి దేశవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి రూపొందిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్‌ను జరుపుకుంటున్నది. తాజాగా ఈ సినిమా కాన్సెప్ట్ గురించి చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది.

హాలీవుడ్ చిత్రం ‘ది బ్లఫ్’ ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఆమె ‘వారణాసి’ గురించి మాట్లాడింది. ‘ఇదొక విజువల్ వండర్. కాలంతో పాటు ప్రయాణం చేస్తూ ప్రపంచాన్ని దర్శిస్తాం. ఈ కథలోని సాహసాలు మిమ్మల్ని అబ్బురపరుస్తాయి. మొత్తంగా గొప్ప సాహస ప్రయాణమిది.

ఇప్పటికే 14 నెలలు షూటింగ్ చేశాం. మరో ఆరు నెలల షూటింగ్ బ్యాలెన్స్‌గా ఉంది’ అని ప్రియాంక చోప్రా తెలిపింది. ఆమె మాటలతో సినిమా కాన్సెప్ట్‌పై మరింత స్పష్టత వచ్చిందని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ ఎపిసోడ్‌లో హీరో మహేష్‌బాబు..శ్రీరాముడి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రపంచవ్యాప్తంగా ‘వారణాసి’ ప్రేక్షకుల ముందుకురానుంది.

# అగ్రహారం సెట్‌లో ఫౌజీ

అగ్ర హీరో ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’ ‘కల్కి–2’ ‘ఫౌజీ’ చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఓ సినిమా షెడ్యూల్ పూర్తయిన వెంటనే మరో సినిమా షూట్‌లో జాయిన్ అవుతూ పక్కా ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ‘ఫౌజీ’ సినిమా తాలూకు అప్‌డేట్ వెలువడింది. ఈ పాన్ ఇండియా వార్ డ్రామాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

స్వాతంత్రోద్యమ కాలం నాటి ఈ కథలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. ఇందులో ప్రభాస్‌తో పాటు కథానాయిక ఇమాన్వీ, మిథున్ చక్రవర్తి పాల్గొంటున్నారని తెలిసింది. తాజా షెడ్యూల్ కోసం ఓ అగ్రహారం సెట్‌ని తీర్చిదిద్దారని, అందులోనే కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారని సమాచారం. దసరా పర్వదినం సందర్భంగా అక్టోబర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనుపమ్‌ఖేర్, మిథున్‌చక్రవర్తి, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్: అనిల్ విలాస్ జాదవ్, నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన–దర్శకత్వం: హను రాఘవపూడి.



# వందశాతం వినోదం గ్యారెంటీ

శివాజీ హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం ‘సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని’. సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఒకప్పటి హిట్ పెయిర్ శివాజీ, లయ ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతున్నారు. మార్చి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సినిమా చూసినవారందరూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారని, అందరికి నచ్చే సినిమా తీశానని ధైర్యంగా చెప్పగలనని శివాజీ అన్నారు. తన సెకండ్ ఇన్నింగ్స్‌కు శుభారంభాన్ని అందించే చిత్రమవుతుందని నటి లయ చెప్పింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు ఓ క్రైమ్ ఎలిమెంట్‌తో ఈ సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి తెలిపారు. అలీ, ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, రాజ్ తిరందాసు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రంజిన్ రాజ్, నిర్మాత: శివాజీ సొంటినేని, రచన–దర్శకత్వం: సుధీర్ శ్రీరామ్.



# ఇందిరమ్మ ఇండ్లతో కొత్త ఆశలు.

**ఇందిరమ్మ ఇల్లు తో పేదవాడి కళ్ళలో ఆనందం.**

**పేదోడికి పండుగ రోజు భూమి పూజతో సాకారమైన సొంతింటి కల!**

**కాంగ్రెస్ పాలనలో పేదవాడి జీవితంలో వెలుగులు .**

**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలో పాల్గొన్న కౌన్సిలర్ జంబోజి శ్రీమతి సమ్మయ్య .**



మంథని : (ప్రశ్న న్యూస్)మంథని మండల మున్సిపాలిటీకి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కల గురువారం రోజున పేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారమైంది మంథని మున్సిపాలిటీకి చెందిన ఏడవ వార్డులో. మల్లోజ్ల అనసూయ రాజేందర్. మల్లోజుల సునీత నాగరాజ్. కుటుంబ సభ్యులు తమ సొంత ఇంటి నిర్మాణానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ జంబోజి శ్రీమతి సమ్మయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ప్రత్యేక చొరవతో ఈ కుటుంబాలకు న్యాయం జరిగింది. ఏడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జంబోజి శ్రీమతి సమ్మయ్య పేదవారికి ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా ఆనందంగా ఉందని అభినందనలు తెలియజేసినారు కౌన్సిలర్ జంబోజి శ్రీమతి అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు నిరంతరం కృషి చేస్తున్నారు. శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు పేదల గడప దాకా చేరాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మండలంలో ప్రతి గ్రామంలో పేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి అనుమతులు లభించడం ఆనందంగా ఉందని హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి." కాంగ్రెస్ ప్రభుత్వ దయతో మా కల నిజమైంది. ఈ సహాయానికి మేము జీవితాంతం రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు భావోద్వేగంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి. ప్రసాద్ పేదవాడి పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు." ప్రతి ఇంటికి ఆశ, ప్రతి జీవితానికి భరోసా"

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి బాధ్యతలు స్వీకరించిన

**కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమా సింగ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. గురువారం కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు అదనపు కలెక్టర్ ఎం. నగేష్, డీఆర్ఓ భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి తదితరులు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జిల్లా అధికారులతో మర్యాదపూర్వకంగా సమావేశమైన కలెక్టర్, ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. జిల్లాలో అభివృద్ధి, పరిపాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షల నిర్వహణపై డీఈఓతో చర్చించి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుంచి పోలీస్ శాఖకు రెండు పెట్రోల్ బంకులు మంజూరు

**ఎస్పీ శ్రీనివాస రావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా పోలీస్ శాఖకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)కు చెందిన రెండు పెట్రోల్ బంకులు మంజూరైనట్లు ఎస్పీ ఋ.ఎ. శ్రీనివాస రావు తెలిపారు. ఒక పెట్రోల్ బంకును శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో, మరొకదాన్ని మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఆవుసులపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.శంకరంపేట్ (ఆర్)లో మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని, ఆవుసులపల్లిలో ఏర్పాటు చేస్తున్న బంకుకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.ఈ రెండు పెట్రోల్ బంకులు పూర్తిగా పోలీస్ శాఖ ఆధీనంలోనే నిర్వహించబడతాయని, నిర్మాణం పూర్తయ్యాక ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.శంకుస్థాపన కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాథ్, సీఐలు జర్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఆర్ఐలు శైలందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ ని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

## క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ ఆ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నూతన కమిటీ స్నేహబంధంతో, సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గురువారం నాడు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇల్లను పరిశీలించిన రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామనారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.. తమ ఏళ్ల కల ఇందిరమ్మ రాజ్యంలో నెరవేడుతుందని, సొంత ఇంటి కల నెరవేరడం పట్ల చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు ఎస్సై శ్రీనివాస్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు...గురువారం సాయంత్రం నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలుతప్పకుండాపాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సరైనపత్రాలువెంటఉంచుకోవాలన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు.కానిస్టేబుళ్లు ప్రవీణ్, వెంకటేష్, తదితరులున్నారు.

# స్వర్గీయ ధరణి జయంతి సందర్బంగా దుప్పట్ల పంపిణి

**పాల్గొన్న మాజీ కౌన్సిలర్ మోరే రూప రమేష్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) 17వ డివిజన్ కు చెందిన నక్క వెంకట రమణ, రూప దంపతుల మనువరాలు ధరణి మొదటి జయంతి సందర్భంగా 200 మంది పేద వృద్దులకు దుప్పట్లను మాజీ కౌన్సిలర్ మోరే రూప రమేష్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు స్వర్గీయ ధరణి మృతి చెంది భౌతికంగా దూరమైనప్పటికీ తను ఎప్పుడు మనతోనే ఉంటుందని చిన్నారి జయంతిని పురస్కరించుకొని పేదలకు భోజనం పెట్టి, దుప్పట్లు పంచడం పట్ల వెంకటరమణ, రూప దంపతులకు అభినందనలు తెలియచేసారు..

## మంథనిలో జరిగే గరికిపాటి ప్రవచనాలలో

# పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**గరికపాటి ప్రవచనాలకు ప్రజలు ఆకర్షితులయ్యారు**





మంథని( ప్రశ్నన్యూస్) అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో మంత్రపురి ధర్మ ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శకుంతల ప్రవచనాలలో సహస్రవధాని పద్మశ్రీ డాక్టర్ శ్రీ గరికిపాటి నరసింహారావు పాల్గొన్నారు. మంథని ప్రాంతానికి వచ్చిన వారిని శాలువాతో ఘనంగా సత్కరించిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూవారు నిర్భయంగా ముక్కుసూటియా ధర్మ శాస్త్రాలను మంచి ప్రవచనాలు చెప్పి వ్యక్తి డాక్టర్ గరికిపాటి.మంథని లో అనేక దేవాలయాలు ఉన్నాయని వాటికి దుపదీప నైవేద్యాలను పాటు మంత్ర ఉచ్చరణకు, వేయి పడగలు సంబంధించినటువంటి పీవీ నరసింహారావు కూడా ఇదే ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఈ ప్రాంతంలో పెద్దలు అందరు చేసే మంత్ర ఉచ్చరణ చేస్తున్నారని అన్నారు.మే మాసంలో జరిగే అంత పుష్కరాల్లో పాల్గొనాలని శ్రీధర్ బాబు కోరారు. గుర్తు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజు ఈ ప్రాంత ప్రజలందరికీ తరపున ఈ ప్రాంతానికి విచ్చేసినటువంటి గరికిపాటి నరసింహారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంథని ప్రాంతంలో ఉన్న ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**అవసరమైన సౌకర్యాలను గుర్తించి సమగ్ర సహాయం అందించాలి**

**వ్యవసాయ రంగ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో జిల్లా ముందంజలోకి తీసుకురావాలి**

**కలెక్టర్ రాజకుమారి గణియా**




నంద్యాల (ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో పేదరిక నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 (ప్రభుత్వ -ప్రైవేటు- ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర, జీరో పావర్టీ – పి4 ప్రోగ్రామ్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కే పి ఎల్ ఎస్) తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక ఆ ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సీపీఓ ఓబులేసు, నోడల్ అధికారులు, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు స్వర్ణాంధ్ర – జీరో పావర్టీ పి4 కార్యక్రమంలో జిల్లాను ముందంజలో నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌పై ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తూ లక్ష్యసాధనకు కట్టుబడి ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పురోగతి ఈ మూడు అంశాలను సమన్వయంతో అమలు చేస్తూ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న

# అక్రమ నిర్మాణదారులు

- సేఫ్టీ లేకుండా పనులు ఇది ప్రమాదమా.? నిర్లక్ష్య హత్యా.?
- బిల్డర్లు మాత్రమే కాదు, సహకరించిన అధికారులపై కూడా కేసులు పెట్టాలి
- అక్రమ అపార్ట్మెంట్ల దందాపై టీపీసీసీ సెక్రటరీ ఎం.ఆర్. శ్రీనివాసరావు ఫైర్
- వెంటనే అరెస్టులు చేయకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తాం
- అక్రమ అపార్ట్మెంట్ల నిర్మాణాలను జోనల్ కమిషనర్ వెంటనే ఆపాలి



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎస్సార్ హాస్పటల్ సమీపంనందు చోటుచేసుకున్న కార్మికుడు రాజు మృతి ఘటన నగరంలో అక్రమ నిర్మాణాల భూతాన్ని మళ్లీ బహిర్గతం చేసింది. సేఫ్టీ కిట్‌లు లేకుండా, నిబంధనలు పట్టించుకోకుండా కొనసాగుతున్న భవన నిర్మాణాలపై టీపీసీసీ సెక్రెటరీ ఎం.ఆర్. శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు. ఇది టౌన్ ప్లానింగ్ అధికారుల చేసిన నిర్లక్ష్యంతో జరిగిన హత్యగా వర్ణించారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న సర్కిలలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్లు మౌనంగా ఉంటూ ప్రజల ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు.

### సేఫ్టీ లేకుండా పనులు ఏమిటి.?

ఎస్సార్ హాస్పటల్ పక్కన నిర్మాణంలో ఉన్న భవనం పై అంతస్తు నుండి కిందపడిపోయి రాజు అనే కార్మికుడు మృతి చెందాడు. నిర్మాణ స్థలంలో కార్మికులకు సేఫ్టీ బెల్టులు లేవు,హెల్మెట్లు ఇవ్వలేదు,ప్రొటెక్షన్ నెట్‌లు ఏర్పాటు చేయలేదు,అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని. కనీస భద్రతా చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఎం ఆర్ అన్నారు.

### ఇది ప్రమాదం కాదు, నిర్లక్ష్య హత్య: ఎం.ఆర్. శ్రీనివాసరావు

కార్మికుని మృతి పై టీపీసీసీ సెక్రటరీ ఎం.ఆర్. శ్రీనివాసరావు తీవ్రంగా స్పందిస్తూ "అక్రమ అపార్ట్మెంట్లు కట్టి కోట్ల రూపాయలు సంపాదించే బిల్డర్లు, కార్మికుల ప్రాణాలను మాత్రం లెక్క చేయడం లేదు. ఇది ప్రమాదం కాదు స్పష్టమైన నిర్లక్ష్య హత్య."అని మండిపడ్డారు. ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షల లంచాలు ఇస్తూ బిల్డర్లు కోట్లు గడిస్తున్నారని వాళ్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించడంపై తీవ్రంగా మండిపడ్డారు విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు ఇవ్వవద్దని, జలమండలి అధికారు నీటి డ్రైనేజీ కలెక్షన్లు ఇవ్వవద్దని ఆయన హెచ్చరించారు. ఈ సంఘటనపై అధికారులు న్యాయపరమైన విశ్లేషణ చేయాలనిన్యాయ నిపుణుల ప్రకారం, ఈ ఘటనలో పలు చట్టాలు వర్తించే అవకాశం ఉందన్నారు. నిర్లక్ష్యంతో మరణానికి కారణం, ప్రమాదకర పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ప్రాణాపాయం కలిగించడం, బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల భద్రత చట్టం ఉల్లంఘన,మున్సిపల్ బిల్డింగ్ నిబంధనల ఉల్లంఘన,
భద్రతా పరికరాలు ఇవ్వకపోవడం క్రిమినల్ నిర్లక్ష్యంగా పరిగణించాలని ఎం ఆర్ శ్రీనివాస్ కోరారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించరా?

టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి, నిర్లక్ష్యంతో కార్మికుల ప్రాణాలు పోతుంటే ఉన్నత అధికారులు స్పందించరా అని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి కమిషనర్ కు జోనల్ కమిషనర్ కు మున్సిపల్ చట్టాల రక్షణ పై చిత్తశుద్ధి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలనిఅక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయాలిబిల్డర్లను అరెస్ట్ చేయాలినిర్మాణ అనుమతులపై విజిలెన్స్ విచారణ చేపించి కార్మిక కుటుంబానికి 50 లక్షలు నష్ట పరిహారం అందించాలన్నారు.



### అధికారులపై కూడా కేసులు పెట్టాలి:

### ఎం.ఆర్. శ్రీనివాసరావు డిమాండ్

గతంలో సికింద్రాబాద్ బేగంపేట సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి వాటికి సహకరించిన
అక్రమ నిర్మాణానికి సహకరించిన మున్సిపల్ అధికారులపై ఎఫ్ఐఆర్ చేయాలన్నారు.
అనుమతి లేని అంతస్తులకు విద్యుత్, వాటర్, డ్రైనేజ్ కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
విధుల్లో నిర్లక్ష్యం చూపిన సిబ్బంది అధికారులను సస్పెన్షన్ చేయాలన్నారు.

### వ్యవస్థ వైఫల్యమా.?

అక్రమ నిర్మాణాలపై జోనల్, డిప్యూటీ కమిషనర్ల తనిఖీలు ఎందుకు జరగలేదు.?అదనపు అంతస్తులు ఎప్పుడు నిర్మించబడ్డాయి.? ఎన్ని నోటీసులు ఇచ్చారు, ఏం చర్యలు తీసుకున్నారు.?అధికారులకు చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు మాచారం ఇవ్వడం లేదా.? లేక ఇచ్చిన అధికారులు లంచాలు తీసుకొని ఉద్దేశపూర్వక మౌనమా.?నగరంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలుతో కార్మికుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. లంచాలు, రాజకీయ నాయకుల అండ, శాఖల మధ్య అవినీతి ఉంటే ఇలాంటి ఘటనలు ఆగవని ఎం ఆర్ శ్రీనివాసరావు నేను కొన్నారు.బిల్డర్లపై అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒక కార్మికుడి ప్రాణం పోయింది. మరికొన్ని ప్రాణాలు పోయాకే చర్యలు తీసుకుంటారా.?అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ఇది మరో విషాదానికి నాంది కావచ్చు అనే జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఎంఆర్ శ్రీనివాస్ హెచ్చరించారు.

## హైడ్రాకు మరోసారి

## మొట్టికాయలు వేసిన హైకోర్టు

**ప్రైవేట్ భూమిలో ఫెన్సింగ్ వేసిన హైడ్రా**

**ఫెన్సింగ్ తీసేవరకు బాధితులకు రోజుకు**

**రూ.1 లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశం**





నాచారం (ప్రశ్న న్యూస్) మల్లాపూర్‌లోని భాభానగర్ సొసైటీలో రెండు 500 చదరపు గజాల ప్రైవేట్ ప్లాట్లకు హైడ్రా కంచె వేయడంతో ప్లాట్ల యజమానులు హైకోర్టులో పిటిషన్ వేశారు.
దీనిపై విచారణ జరిపి కంచెను వెంటనే తొలగించాలని హైకోర్టు ఆదేశించింది. రూ.1 లక్ష జరిమానా విధించింది. ఈ జరిమానాను పిటిషనర్లకు చెల్లించాలని అలాగే కంచె తొలగించే వరకు పిటిషనర్లకు రోజు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ..

# వేల కోట్లతో పార్కులా?

**- రేవంత్ సర్కార్‌పై ఈటల ధ్వజం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. "బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి 'దుర్మార్గాలను' తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కుంభమేళాలా గోదావరి పుష్కరాలు

**- ఏపీ సర్కార్ నిర్ణయాలు**





అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలను మహాకుంభమేళా తరహాలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఇవాళ సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయం 5వ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఉప సంఘం భేటీ అయింది. ఇందులో పలు అంశాలు చర్చకు వచ్చాయి. వీటిపై ఐదు నిర్ణయాలు తీసుకున్నారు. ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగే మహాకుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 8–10 కోట్ల మంది హాజరై పుష్కర స్నానం ఆచరించే అవకాశం ఉందని అంచనా వేశారు. 2027 జూన్ 26 – జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. పుష్కరాలకు హాజరయ్యే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. గోదావరి పుష్కరాలు జరిగే ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రోడ్లు, భవనాల శాఖ అత్యంత ప్రాధాన్యత కల్పించనుంది. వర్షాకాలంలో రహదారుల నిర్మాణానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో వేసవిలో మెజార్టీ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అలాగే శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని కూడా నిర్ణయించారు. గతంలో జరిగిన పొరబాట్లు రిపీట్ కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# స్థానిక రిపోర్టర్ల కనుసైగల్లో పెట్రోల్ మాఫియా

**ఘట్కేసర్, మేడిపల్లి, మల్లాపూర్ పరిధిలో రెచ్చిపోతున్న అక్రమ ఇంధన దందా**

**మామూళ్ల మత్తులో మాఫియాకు మీడియా మద్దతు.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఘట్కేసర్, మేడిపల్లి, నాచారం పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమ పెట్రోల్ వ్యాపారం బహిరంగంగానే సాగుతున్నా నియంత్రించాల్సిన కొందరు స్థానిక రిపోర్టర్లే మామూళ్లకు ఆశపడి మాఫియాకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రమాదాలకు కారణమవుతున్న ఈ అక్రమ దందా మీద వరుసగా ఫిర్యాదులు వచ్చినా పరిస్థితి మారకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

### ఎక్కడ జరుగుతోంది.?

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ పెట్రోల్ మాఫియా కాలనీలలో యదేచ్ఛగా సాగుతున్న అధికార యంత్రాంగం మాత్రం కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందుతోంది.

### గత అగ్ని ప్రమాదం పాఠం కాలేదా.?

గతంలో మేడిపల్లి రహదారి పక్కన అక్రమంగా పెట్రోల్ తీస్తున్న




సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని సామాన్యుల ప్రాణాలు పోయినా, అధికార యంత్రాంగం తాత్కాలిక చర్యలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



ప్రాణాలు పోయిన తర్వాత కూడా ఇప్పటివరకు కట్టడి చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికుల ఆరోపణలు చేస్తున్న మామూళ్లతో కేసులు నీరుగారుస్తున్నారు. ఫిర్యాదులు చేసినా దాడులు లేవు,టాస్క్ ఫోర్స్ స్పందన కనిపించదు, స్థానికులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే మాఫియా సభ్యులు వాళ్లపై దాడులు చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే తిరిగి ఫిర్యాదుదారులపైనే కేసులు పెడుతున్నారని భయంతో ఎవరు ముందుకు రావడం లేదు దానితోకాలనీ వాసులలో భయాందోళన వాతావరణం నెలకొంటోంది

### లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ మౌనం ఎందుకు.?

అక్రమ ఇంధన చోరీ, నిల్వలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాల్సిన లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు గట్టి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
"ఉక్కుపాదం ఎక్కడ, ఉత్తపాదం కూడా కనిపించడంలేదు" అంటూ స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదం జరిగితే ఎంత తీవ్రంగా ఉంటుందంటే..

పెట్రోల్ తీసే సమయంలో ప్రమాదం జరిగితే అగ్నికి అందరూ ఆహుతి కావాల్సిందే. మాఫియా సభ్యులతో పాటు సాధారణంగా రోడ్డుపై వెళ్లే ప్రజలు, చుట్టుపక్క నివాస ప్రాంతాల వారు అగ్ని కి



ఆహుతి కాక తప్పదన్న భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. నివాస ప్రాంతాల్లో పెట్రోల్ నిల్వలు ఉండడంతో అగ్ని ప్రమాదాలకు అధిక అవకాశం ఉంటుందని, ప్రజల ప్రాణాలకు నష్టమే కాక
ఈ అక్రమ చోరీతో ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

### స్థానిక ప్రజల విన్నపం..

అక్రమ పెట్రోల్ చోరీ, నిల్వ కేంద్రాలపై తక్షణ దాడులు చేయాలనిమాఫియాకు అండగా ఉన్న వారిపై కేసులు పెట్టాలని, సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్త దాడులు చేయాలని, గుప్త గోదాముల గుర్తింపు చర్యలు తీసుకోవాలని మీడియా పేరుతో మాఫియా సహకారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధించిన రిపోర్టర్ల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పెట్రోల్ మాఫియా దందా కేవలం అక్రమ వ్యాపారం మాత్రమే కాదు, అది ప్రజల ప్రాణాలతో చెలగాటం, గతంలో జరిగిన అగ్ని ప్రమాదాలు అధికారులకు పాఠం కాలేదా అనే ప్రశ్నకు ఇప్పుడు ఉన్నత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఉందని ఇప్పటికైనా ఉక్కుపాదం పడుతుందా.? లేక మరో ప్రమాదం తర్వాతేనా చర్యలు.?

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588